ఓం



గౌరీపతిశతకము

Gouripati Satakam

గంజాంజిల్లా మబగాం గ్రామనివాసుండగు

మబగాపు కృష్ణమూర్తి కవిచే

రచింపఁబడి

బ్రహ్మశ్రీ

చేప్పూరి యెఱుకయ్య దాసుగారిచే

పరిమార్పఁబడి

ఆస్థానశాస్త్రులుదాగు గారున్న

బ్రహ్మశ్రీ

జనా నారాయణరావు ఆచార్యులు

గారొనరించిన


ద్రవ్యసాహాయ్యంబున

పంచానన ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె


సోంపేట

మొదటికూర్పు 500 ప్రతులు

1928 [వెల 0-4-0



విషయానుక్రమణిక



పంచవక్త్ర మాలిక

శా॥ శ్రీప్రాకామ్యసిద్ధి మెరయ హితుఁడక్షీణాను కంపాన్వితుం
డాపన్మార్గ శరణ్యుఁ డత్యధిక విద్యాపూర్ణుఁడా ధన్యుఁ డందు నీ
వ్యాపించార్య నుతుండు కీర్తియుతుఁడై రాగి పాటింపు దా
దీపించెన్ దొలుతన్ జనాస్యయసుధాబ్ధిన్ బుట్టె శ్రీకాంతుఁడై 1

క॥ అతనికి సుతుఁడై జనప
ద్మాప్తుఁడు యాత్యంతసుగుణ మండిన యతుఁడై
నత భూపాలుఁడై సల్ప
ప్రీతుఁడై మఖలింగనాము రాజితుఁడొప్పెన్ 2

సీ॥ పరికించుచు రతి పరసించు పద్మాక్షి
పాదస్థాన రేఖను మాన్యజనుఁడు
బండినెక్కి వెలుఁగు పతంగలు కిష్టము దైవము
నను గొల్చు సడచేసి యముల గుణముచు
బహుళ భోగ పిత్రుఁడై పాకశాసనుఁడై
నిసర్గ్గ బూనెనే స్థిర యశోదయ
భవ భంజనమునకు భంగము సనుచు నే
కాక్షైన తలిగెన భువనమోహనము

గీ॥ విమల కాంతి ఘర్మక మునసోమ
నట్టి సోమాదిగిరి శంకరా హార హార
శివ కేశవుని కైలాసమున శరదంతము
భక్తులను బ్రోచె ముక్తిదుఁడు 3

సీ॥ ఆముఖలింగున కాత్మజుండై యాంగ్ల
విద్యా ప్రవీణుఁడై వెలయుచుండి
భూరితరోద్యోగ పూజ్యుఁడై సర్వ
జనులచేత నిత్యసన్నుతులు వడసి
దీన మానవులపై నాదరణము నిజ
స్వాంతాంబుజంబునఁ బాదుకొల్పి
దుర్వ్యసనములకు దూరంబు నందుండి
శుభతర గుణములెల్లను గడించి

గీ॥ అధిక శివభక్తి ధనైశ్వర్యాలయంబు
నొండు కట్టించె నోర్పుతో నుదయగిరిని
రమ్యయశుఁడు నారాయణరావు మంచి
చందనపు పూవు పొదుగుచందమానె

గీ॥ అతఁడుద్యోగ కార్యభారాంచి తుఁడయి
నూదు గ్రామంబుఁ జేరి ప్రేమమున నాదు
కైతవినియిచ్చె నీపుస్తకమున కైన
ముద్రణ ధనంబు కరుణాసముద్రుఁడగుచు



ఓం

నమశ్శివాయ

సాక్షిపతిశతకము

ప్రారంభము

శా॥ శ్రీ గౌరీపతిపద్మనాభయుతకా శ్రీనాయకా శ్రీపతిన్
స్వాంతంబందు దృఢంబుగా నిలిపి చే సాష్టాంగముల్ చేసి ప
ద్యాసక్తిన్ పొగడంగ నెంచితి మహా దైన్యంబుచే దీనుడన్
నే నెట్లయ్య నెరుంగుదున్ విఘ్నాంతకా ఖ్యాతిగా ॥ 1

తా॥ బ్రహ్మవిష్ణు దేవతలచే నమస్కరింపబడువాడా, గౌరీపతీ, నాదేవా నిన్ను మనస్సునందు నిలిపి సాష్టాంగ నమస్కారములు చేయుచు దీనుడనగు నే నీ పద్యములను చెప్పుటకు ప్రారంభించితిని

మ॥ ప్రారంభించుట మేలుచేయదని నీచే కోర్కెలీడేర్చి నా
పాపముల్ బాపగ తెల్పదగు నీసంతోషముంబూని మే
నతిశమ్ము పొందగ దలంపుమని లోకంబు గాంచుచు దో
షములెల్ల మాపుమని కోరుచుంటి నిను శ్రీ గౌరీపతీ ॥ 2

తా॥ శివా! భక్తులు నీకు స్తోత్రము చేసి అర్థింపగా దానంబొసంగువాడవు. శిరస్సుపై గంగను ధరించినవాడా, నక్షత్రములవలె మెరయుచున్న దానితో నీవు పైనున్న చంద్రుడు నక్షత్రములతో కూడిన తనవలె తనభాగ్యమును కూడ పైనున్నట్లు గాంచుచు తననిచే మేను పెంచగా తక్షణమే భుజంగములున్న నిన్ను స్తుతించుచున్న భక్తులకు సహాయము చేయుచుండువు (అనగా ఈకార్యము దేవతలకిష్టము గుటచే విఘ్నములు కలుగవని ముఖ్యభావము)

శా॥ ఆవిష్ణ్వాదులెవిన్నుతింపగలమా యంచున్ వచింపంగ నెంతయున్
నేవినిన్ రచియింపజాలనెటులో నీమూర్తి ధ్యానింతు గా

కీవే చేయు మనుంటి కాదెమీశ నీయాన [illegible]
సేవ [illegible] బులు మంటమనెమె [illegible] [illegible]

తా॥ శివా! [illegible] [illegible]

—♦పూర్వపుణ్యము♦—

మ॥ ఒకజన్మంబున [illegible] మైలందా [illegible]
నొకజన్మంబున [illegible] [illegible]
[illegible]
సకల [illegible] [illegible]

తా॥ శివా! [illegible] [illegible]

మ॥ మనసీ [illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible]

తా॥ శివా! [illegible] [illegible] (అనగా [illegible] [illegible] మనువాలెను. అని ముఖ్యాభిప్రాయము.)

[illegible] 6

[illegible]

[illegible] 7

[illegible]

[illegible] 8

[illegible]

మ॥ కమలంబౌ తటిభృంగమై బయలుగా ఖద్యోతమై శ్యామమై
యమునారాగొల్పయి సందడిమైన యెడనో హైగాఢమై సప్తశం
బమహోపాతముగా వెలుంగుచు బలీత్వద్భక్తి నాచిత్తమున్
నిమిషంబైనను బాయకున్నది జగన్నిర్మాణ గౌరీపతీ॥ 9

తా॥ లోకంబుల నిర్మించునట్టి శివా! నీభక్తి నాయందున్నప్పుడు పద్మమువలె రమ్యముగానున్నప్పుడు తుమ్మెదవలె దానియందలి పారము దీర్చుచున్నది. తేజములేనట్టి యాకాశమువలెనున్నప్పుడు సూర్యునివలె దానిని ప్రకాశింపఁజేయుచున్నది. కుక్కవలె చాంచల్యముకలదైనప్పుడు గొలుసువలె దానిని బంధించుచున్నది. సముద్రమువలె గంభీరమైనప్పుడు ఓడవలె సులువుగా దాని యందు సంచరించుచున్నది. రాయివలె కఠినముగానున్నప్పుడు సుత్తెవలె దానిని పిండిచేయుచున్నది. ఇట్లు దానిని నిమిషమయిన విడువదు. కొనియాడదగిన విషయము కదా.

మ॥ త్రిజగత్పావనమైన నీచరణభక్తి స్మించు శక్తంబులే
దుజనంబాగొనరింపనయ్యది సదా దుష్టత్వముం బాపి త్వ
ద్భజనోద్యోగమునందుఁ జొన్పి వరసత్త్వంబెచ్చ మం జొత్తి స
రజము న్నిరంజమై తగన్ సలుపు శర్వా పూజ్య గౌరీపతీ॥ 10

తా॥ శివా! మనుష్యుని బాగుచేయుటకు ముల్లోకములను పావనముచేయు నీభక్తికంటె సమర్థమయినది మఱియొకటిలేదు, ఎట్లనిన అయ్యది నిరంతరము చేయు భజనమందే కాలము వెళ్లబుచ్చి దుష్టత్వము పోగొట్టి సత్త్వగుణాభివృద్ధిచేసి మనస్సునందు రజోగుణము లేనిదియునటులే యుంచఁజేయును.

శా॥ అన్నంబుంబువు కాదు దానుబుభుక్షాధిక్యమున్ బూదా
హాన్నత్యంబెసఁ బాపు వౌషధముగా దత్యంతరుగ్బాధమా
పున్నిశ్శ్రేయసమిాయజాలు మహిమంబున్ రూపమేలేక పొం
దెన్నిభక్తి సమస్తశక్తి నెఱుఁగన్నే నెంత గౌరీపతీ॥ 11

తా॥ శివా! నావంటి అల్పునకు నీభక్తియొక్క సంపూర్ణమహిమము తెలియునా. అది అన్నముకాదు, జలముకాదు. ఔషధముకాదు దానికి రూపమే లేదు. ఇట్లయినను అది ఆశ్రితులకు ఆఁకలిబాధ, దాహముబాధ, రోగముబాధ, సంసారముబాధ నశింపఁజేయుచున్నది.

మ॥ వసులెల్లన్ నెఱవేర్చ విఘ్నపతి యుంబంకంబుఁబోఁగొట్టపా
వనగంగానదిసర్వశక్తులిడి పెంపన్‌శక్తియున్‌శత్రుబా
ధనుభాపంగొమరుండు బీదరికమున్ దప్పింప హేమాద్రియుం
డనినుంగొల్చెడివారికేమికొదువా నాతండ్రిగౌరీపతీ॥ 12

తా॥ శివా! నీభక్తులకేమియు కొఱంతలేదు. నీకొమరుఁడగు విఘ్నేశ్వరుఁడు విఘ్నములడంమను నీభార్యయగు గంగాదేవి వారిమాలిన్యమును పాపమునుబోగొట్టను ప్రసిద్ధమభార్యయగుపార్వతీదేవిసామర్థ్యములనొసంగును.నీకుమారుఁడగుకుమారస్వామి శత్రుబాధలనుంచడు నీవిల్లగుబంగరుకొండ వారిబీదరికముంచదు.

శా॥ దిక్కుల్ సూడదిగంబరుండనుచు నద్రింజూడనద్రీశుగా
నొక్కచ్చెందొశివంబుఁజూడగ శివాయుక్తుండటంచిందునిన్
జక్కంగాఁగనియిందుశేఖరునిగా స్వాంతంబునందెంత్రుని
న్నెక్కాలంబునభక్తులిట్లు వెలలింకేముండు గౌరీపతీ 13

తా॥ శివా! నీభక్తులు దిక్కులఁజూచునప్పుడు దిగంబరుఁడవైన నీవు వారితలఁపునకు వచ్చుచుందువు గిరులను జూచునప్పుడు గిరీశుఁడవైననీవు వారితలఁపునకు వచ్చుచుందువు. మరియు శివమునుజూడగా శివాయుక్తుఁడవగు నీవు వారితలఁపునకు వచ్చుచుందువు చంద్రునిఁజూడగా చంద్రశేఖరుఁడవైననీవు వారితలఁపునకు వచ్చుచుందువు. ఈవిధముగా నిన్ను ధ్యానించుటయుందే వారు కాలముగడుపుటంజేసి యేవిధమైనకష్టములబొందకుండనుందురు. (శివమనఁగా శ్రీయమామిడి జంము మొదలైనవి)

మ॥ శరణంబైతివికాలకాలుఁడవని చ్చన్నీశ్రితుల్ కాలకిం
కరులంగాలునిఁజూడవారికి మహాకంపంబుగల్గున్‌స్వము
ద్గరపాశాదులుజారిపోయి పడుకిందన్ బెట్టుతోఁగూడనో
టరవంతౌతడిమైననుండదిక మాటల్ సున్న గౌరీపతీ॥ 14

తా॥ శివా! యమునకు యముఁడవైననీవు భక్తులకు శరణమగుటచేత నీభక్తులప్రయత్నముగా యమునిగాని యమకింకరులంగాని చూచినయెడల వారత్యంతభయముచేత వణకుచుందురు. వారిచేతులు పట్టుదప్పిపోవుటచే ముద్గరము పాశము మొదలైన అయుధములు జారిపోవును. అతిశయమంతకుముందే యూ

దిక్కెవ్వరు. మాటలేదు. మఱియు నోటయిసుమంతైన తడియుండదు (అంతగా యింతభయముచెందుచున్న యముఁడు నీభక్తులజోలికి రాఁగలఁడాయని ముఖ్య భావము.)

శా॥ నీపాదద్వయమున్ మహామకుటమున్ నీభక్తినానొప్పును
శ్రీపీఠంబును సర్వభూతదయయున్ శ్వేతాతపత్రంబుగాన్
నీపాదాంబుకృతాభిషేకము సదా నీభక్తసాంగత్య సే
నాపూర్ణత్వము సౌఖ్య రాజ్యపదమున్ గల్గించు గౌరీపతీ। 15

తా। శివా! నీభక్తులసాంగత్యమనెడు చతురంగబలముకలవాఁడై సర్వ ప్రాణులయందు కనికరమనెడు శ్వేతచ్ఛత్రముకలవాఁడై నీపాదతీర్థముచే నభిషేకము చేయఁబడినవాఁడై నీభక్తియనెడు సింహాసనము నధిష్ఠించి నీపాదము లనెడు కిరీటమును ధరించుకొనువాఁడు ఆటంకములేకుండ సౌఖ్యమనెడు రాజ్యము నేలుచుండును.

శా॥ స్వాంతంబన్ భువిపైఁ బునాదిగ మహావైరాగ్యమున్ స్తంభమై
శాంతత్వంబును గోడగానయి భవత్సద్భక్తియున్ ద్వారమై
మంత్రంబున్ వెలయుంగ నీచరణముం బైకప్పుగాఁ జేసిని
శ్చింతం బద్గృహవాసియౌ జనుఁ డపాయస్థుండు గౌరీపతీ॥ 16

తా॥ శివా! సామాన్యగృహమందు వాసముచేయుటగొప్పకాదు. హృదయప్రదేశమున వైరాగ్యమనెడు గొప్పపునాదిపై నాల్గువంకల నీభక్తియనెడు గోడనువేసి ఓర్పులనెడు స్తంభములనుబెట్టి నీమంత్రమనెడు ద్వారముంచి నీ పాదమును పైకప్పుజేసి యాగృహమందు నివాసము చేయవలయును. ఆగృహమందు వాసముచేయువాఁడు భయములేనివాఁడై ఆనందముగలిగియుండును. అదియే శాశ్వతమైన గృహము.

మ॥ వనమందున్ బరమౌషధుల్ బలెఖగవ్రాతంబునందాచల
ట్లునభోభాగమునన్ స్ఫురద్గ్రహములట్లుం బూఁదమ్ముల్ బలెన్
గనియందున్మణులట్లు కీటకములన్ ఖద్యోతముల్ కైవడిన్
జనులం దొప్పుచునుందురీ నీశ్రితు లధీశాపూజ్య గౌరీపతీ॥ 17

తా॥ శివా! రాత్రిదీపములవలె మెరయుచుండు నోషధులవలెను పక్షులలో

శ్రేష్ఠములైన హంసలవలెను, ఆకసమందెక్కువగాప్రకాశించు గ్రహములవలె ను పుష్పములలో కొనియాడఁదగు పద్మములవలెను రాళ్లలోరత్నములవలెను కీటకములలో ప్రకాశముగల మెరుగుడు పురుగులవలెను లోకమందు జనులలో నీభక్తులు ప్రకాశించుచుందురు.

మ॥ వనితాకాంచనపుత్రులంబడ యనింబ్రార్థింపగా వానిన
ల్లనొసంగన్ సుభవాఖ్య నీకమరె సల్లాంభవంబాన్పుమ [నక్
యుక్త[న]డీధా[ము]హేశ[శం]కర[భ]వాంతా[వే]దవేద్యాయ
ఘనమోక్షంబిడిపొందితయ్య భవుడన్నామంబు గౌరీపతీ॥ 18

తా॥ శివా! సంసారమందు ప్రేమగలవారు పెండ్లికావలయునని ఐశ్వర్యము కావలయును సంతానము కావలయును అని యీవిధముగా భవమును వృద్ధిచేయు వరములను నిన్ను కోరగా దయగలవాఁడవై వానినెల్ల నిచ్చుచున్నావు. అందుచే శోభనమయిన భవనామము నీకుతగియున్నది. సంసారమందు విరాగము చెందిన మహాత్ములు ఈ భవబాధ తప్పించుమని నిన్ను కోరగావారికి మోక్ష మిచ్చుచున్నాఁడవు అందుచే అభవుఁడను నామము నీకుతగియున్నది. (అనఁగా నిహపరసుఖములనొసంగుచున్నావని ముఖ్యభావము.)

శా॥ భారంబంతయునీపయిన్ వయిచినే నైనన్యతుంబిల్చిప
ర్యాయోక్తిన్ సమఁద్రిప్పినాఁడ నఘముం గాదంబుతోఁ దన్నిసం
సారబ్రహ్మపిశాచవక్షమున తీక్ష్ణంబైనయస్త్రంబు వే
దూరన్ వేసితినీరతన్ సుజనసంస్తూపూజ్య గౌరీపతీ॥ 19

తా॥ శివా! నన్ను రక్షించుభారము నీవువహించుటచేత యముని పేరుపెట్టి అనేకపర్యాయములు మీసము సవరించితిని. పురాకృతపాపమును సులువుగా కాలితో త్రోసివేసితిని. సంసారమనెడు బ్రహ్మరాక్షసునికి గుండెలో మేకువలెబాణము దిగగొట్టితిని. (అనగా నీభక్తునకు సంసారభయము పాపభయము యమునిభయము లేవని ముఖ్యాభిప్రాయము)

మ॥ హరుమృత్యుంజయునిన్నగొల్చునెడ మర్త్యత్వంబుపోకున్నె భా
స్కరచంద్రాగ్నులనేత్రునింగొలువ నజ్ఞానాంధకారంబు బా
యరె కామారిని నిన్నుగొల్చునెడ కామాదుల్ త్యజన్మాయవే

పురహారిన్నినుఁ గొల్చినం గలుగదే మోక్షంబు గౌరీపతీ॥ 20

తా॥ శివా! మృత్యువును జయించిన నీకు భక్తుఁడైనవాడు చావులేనిపదవి పొందఁగలఁడు. సూర్యచంద్రాగ్నులచే ప్రకాశించుచుండు నేత్రములుగల నీకు భక్తుఁడైనవానికి అజ్ఞానమనెడు చీకటియుండదు. కాముని జయించిన నీకు భక్తుఁడైనవానికి కామక్రోధాదులుండవు. పురములను (దేహముల) నాశనము చేసిన నీకు భక్తుఁడయినవాఁడు సులువుగా విదేహకైవల్యముఁ బొందును.

—♦శివమాహాత్మ్యము♦— [శుల్

మ॥ శరమయ్యెన్ హరి సూతుఁడయ్యె విధి యశ్వవ్రాతమయ్యెన్ శ్రు
ధరయున్ స్యందనమయ్యె భాస్కరవిధుల్ చక్రంబులైరో మహే
శ్వర నీపూర్ణ మహాత్మతన్ దెలియ నిస్సామర్థ్యులై యెంచ నా
తరమే నీమహిమంబుఁ బొందెద భవద్దాస్యంబు గౌరీపతీ 21

తా॥ శివా! నీమహాత్మ్యము తెలిసికొనలేక నీకు విష్ణువు బాణమయ్యెను బ్రహ్మ సారథి యయ్యెను. వేదములు గుఱ్ఱములాయెను. భూమి రథమయ్యెను సూర్యచంద్రులు రథచక్రములైరి వీరివలె శక్తికొలఁది నిన్ను సేవింపఁగలను గాని నీమహిమ తెలిసికొనుట నావశమా?

మ॥ తొలిదుగ్ధాంబుధిఁ ద్రచ్చు దేవతలకున్ దుస్సాధ్యమౌ నా హాలా
హలమున్ మ్రింగి మహామృతంబిడినవాఁ డంచున్ భవంబన్ పయో
జలధిం ద్రచ్చుచునుంటి పాపవిషమిచ్చన్ మ్రింగి పుణ్యామృతం
బెలమిం గ్రోలఁగ నాకొసంగుమిఁక తండ్రీ పూజ్య గౌరీపతీ॥ 22

తా॥ శివా! పూర్వము పాలసముద్రమును తరుచుచుండగా దానియందు పుట్టిన హాలాహలము దేవదానవులకు దుస్సాధ్యముకాగా కరుణామయుఁడవై యద్దాని మ్రింగి అమృతమును వారికి విడచిపెట్టితివి. నేను తరుచుచున్న ఈ సంసారసముద్రమునఁ బుట్టిన పాపమనెడు విషమును హరించి పుణ్యమనెడు నమృతమును నాకొరకు విడిచిపెట్టుము.

—♦శివప్రాప్తి♦—

శా॥ బూదిం బూసితి గుడ్డలేక తిరుగం బోఁజాలితే కొండపై
నేదో మూలవసింపఁగల్గితి సదా యేవంకొ బిచ్చంబెనం

పాదించంగలవాఁడవైతి వకటా యాభోగహీనత్వమున్
మాదీనత్వము లెక్కసేయఁ దగదో మా తండ్రి గౌరీపతీ॥ 23

తా॥ శివా! మాలో మేము ఎంతయో శ్రమపడుచున్నామని [illegible] చుంగము ఒక మూఁను కొండపైనుండి యూడిపంటాడుకొని [illegible] చ్చ మెత్తుకొనుచున్నావు. నీవేమింత శ్రమపడుచుండగా మా [illegible] (దైన్యమున కష్టము నెఱింగినవాఁడవు కదా మాకష్టము నె [illegible] ముతూహిక గు)

శా॥ నీ యైశ్వర్యమహాధికత్వము సదానీకోవిదత్వంబునా
నీయందుంగలయాదిభిక్షుకతయున్ స్త్రీవస్త్రహీనత్వమున్
మా యైశ్వర్యసుధీత్వగర్వమును బల్మారన్నవస్త్రాదులే
కాయాసంబును బొందిచింతిలుట మాయం జేయు గౌరీపతీ॥ 24

తా॥ శివా! ఒక్కొక్కప్పుడు యెంతయో ధనము కలదనియు ఎంతయో పాండిత్యము కలదనియు మాలో మేము విఱ్ఱవీగుచుండుము. నీయైశ్వర్యము సర్వజ్ఞత్వము తలఁపునకురాగానే మా గర్వమణఁగిపోవుచున్నది. ఒకప్పుడు అన్నవస్త్రములు లేక చింతించుచుందుము. అట్టిసమయమున నీవు బిచ్చమెత్తుకొనుటయు గుడ్డలేక తిరుగుటయు జ్ఞాపకమునకు రాగానే మా చింత పోవుచున్నది. (అనగా నీ భక్తుఁడు గర్వము దుఃఖము నొందడని ముఖ్యభావము.)

శా॥ శ్రీనృత్యంబొనరించుచున్నపుడు జారీపాత్రిఁ జేఁబూను చుక్కా
దానార్ఘ్యంబుగ నీవు వోసెడివయో ధారాళిగాఁ బైఁజడల్
నానాఫూత్కరణంబులన్నిజశిఖా నాగేంద్రముల్ శీర్షగం
గానీరంబుల జల్లు భక్తులపయిన్ గంభీర గౌరీపతీ॥ 25

తా॥ శివా! నీవు నృత్యముఁ జేయుచున్నపుడు నీశిఖయందు చుట్టుకొన్న నాగేంద్రములు శ్రమచే దీర్ఘనిశ్వాసములు చేయుటచేతను పాదక్షేపవిజడులు కదలుటచేతను శిరమందున్న నదియందలి జలబిందువులు నీనృత్యముజూచుచున్న దేవతలు మొదలుగాగల భక్తులపైఁ బడుచుండును. అట్లుపడుట నీవు వరదానవిషయమున జారీపాత్రతో నుదకధార పోసినట్లుండి భక్తులకు తృప్తినొసంగును. అనగా నీసమస్తకార్యములు భక్తసంతృప్తికరములని ముఖ్యభావము).

శా॥ ఎల్లప్డున్ శ్రితకోటిసంపదలు మాకిమ్మందువంచెంచి మే
నెల్లన్ బూతినిబూసి భిక్షుకుఁడవై యెద్దెక్కినాడంచు ని
న్నుల్లంబందలలోభులున్ బొగడుచుండ్రో దేవ నీవృత్తి యే
ముల్లోకంబుల నున్నజీవులకు సంపూజ్యంబుగౌరీపతీ॥ 26

తా॥ శివా! సామాన్యదాతలునిన్ను మహాదాతయనికొనియాడుట ప్రసిద్ధవిషయమే కాని మఱియొక యంశము కలదు. డాబు వేషము లేకుండిన భక్తులు సరసులడుగరని యెంచి ఈశ్వరుఁడు బూడిద పూసుకొని యెద్దెక్కి బిచ్చమెత్తుకొనుచున్నాఁడుగదా యని లోభిమానవులుకూడ నిన్ను గొప్పలోభివానిగా తలంచి పొగడుచుందురు. బళి నీవృత్తి యెట్టివారికట్టిరీతిగాదోఁచునటులింపఁబడుచున్నది.

♦శివపంచాక్షరి♦

శా॥ పంచాస్త్రాంతక పంచవక్త్ర శివ త్వత్పంచాక్షరింబొందివర్
పంచాక్షంబులశుద్ధిఁజేసియదినీ పంచాయుధాస్త్రంబనన్
పంచాఘాసురులంబ్రపంచక రమాపంచాధిభూతంబులన్
పంచత్వంబునుబొందఁజేసియమృతత్వంబిచ్చుగౌరీపతీ॥ 27

తా॥ మన్మథుని దహించినవాఁడవును ఐదుముఖములు కలవాఁడవునగు శివా! నీసంబంధమయిన పంచాక్షరిమంత్రమును పఠించినయెడల నయ్యది పంచేంద్రియముల మంచిమార్గమునకు ప్రవర్తింపఁజేసి నీవు త్రిపురాసురసంహారసమయమున వేసిన నారాయణాస్త్రమునలె పంచమహాపాతకములనెడు రక్కసును సంహరించి ప్రపంచ హేతువులైన పంచమహాభూతములను లయము నొందించి నాశనములేని కైవల్యపదమునొసంగును.

మ॥ హరివజ్రాయుధ లక్ష్యముంగొనని మేఘాగ్రివముల్ వారిద
స్ఫురణంబింతయు లెక్కసేయనిదవంబున్ సర్వశస్త్రాహతిన్
బడిపోసంబొనరించుశత్రువగు పాప్మాద్యాఘముం బాపుపం
ధురపంచాక్షరిమంత్రశక్తి నెదనెంతున్ బూజ్యగౌరీపతీ॥ 28

తా॥ శివా! వజ్రాయుధము సమస్తపర్వతములను సాధించఁగలదుగాని పాపమనెడుపర్వతమునొలికిపోఁజాలదు. మేఘము వర్షించి కార్చిచ్చుల నల్ల

బాధ్యకలదుగాని పాపమనెడు కారుచిచ్చునార్పలేదు. శత్రువుల సాధించుటకు మహాస్త్రములుపయోగించునుగాని ఆయస్త్రములుపాపమనెడుశత్రువునేమియుం జేయలేవు. పైవిసరించినపర్వతము, దవాగ్ని, శత్రుపుంజము నిత్యాదివేలుగానుండక ఇవ్వాదయుముండేయుండి తద్బాధలనొసంగుచుండును. అట్టిపాపమును హరించునట్టి నీపంచాక్షరి మంత్రసామర్థ్యమును కొనియాడవలదా.

మ॥ జననంబున్మరణంబులేనిదగు మోక్షంబొందఁజేయుఁజపిం
చ నదీజారమహామహేశ్వర శివేశావామదేవాయతీం
ద్రనుతానాఁదగునాఖ్యలందుగలయాద్యశ్రేష్ఠవర్ణంబులన్
జనముల్ శివశ్రితరామ్యతేచ్ఛ వహియించంజాలిగౌరీపతీ॥ 29

తా॥ శివా! నదీజార, మహేశ్వర, శివేశ, వామదేవ, యతీంద్రనుత అనునీపే ర్లయందుఁగల మొదటియక్షరములు క్రమముగా "నమశ్శివాయ" యగును ఇదియే పంచాక్షరిమంత్రము. ప్రణవాక్షరము దీనికి కిరీటమువంటిది. తీవ్రమోక్షేచ్ఛగలవాఁడు ప్రణవసహితంబుగా నీపంచాక్షరి మంత్రమునుజపించెనేని పునరావృత్తిలేని కైవల్యము పొందును.

మ॥ అపవర్గాంచితమైనయా శివపదం బాత్మాశ్రితస్వాంతుసీ
చపవర్గాంచితపాపమెస్ గడపిమోక్షశ్రీస్వయంగ్రాహిని
శ్చపలానందునిఁజేయఁజాలగన మశ్శబ్దంబుతోఁగూడినన్
ద్విపదంబైద్విపదంబుకాదొ చిరకీర్తీపూజ్యగౌరీపతీ॥ 30

తా॥ శివా! స్పర్శనములగు కవర్గాదివర్గములలో పవర్గము నతిక్రమించి యున్నది గాన శివశబ్దము అపవర్గాంచితము. పాపశబ్దము పవర్గములోనిదేగనుక పవర్గాంచితము. అపశబ్దము అపవర్గాంచితముగుటచేత తన్నాశ్రయించినవానిని పాపమునుదాటించి ముక్తునిఁజేయుచుండెగా నమశ్శివాయ యనినపుడు రెండుశబ్దములుగల మంత్రమై ద్విపదత్వము సులభముగానే కలిగించును (ద్విపదమనఁగు గొప్పసేవాంగములచేతను మహోన్నత వాహనములచేతను గజములు కలవాఁడు రాజైయుండెగొప్ప లేక ద్విపదుఁడైయుండును. శివా యని ద్వ్యక్షరిమంత్రము జపించువాఁడు మోక్షాధికారి యగును గా ధనవంతులవాఁడు నమశ్శివాయ యను పంచాక్షరిని జపించునప్పుడే ధనవంతుఁడగా

డు' అనఁగా సులభమ్ముగానేయగునని భావము.) పైపద్యమునకు అర్థాంతరము గలదు. అదెట్లనఁగా సజాతీయ సమూహమును విడిచియుండునది, అపవర్గ మనఁబడును. గాన బహిరింద్రియములతోఁ జేరక నిశ్చలముగానుండు మనస్సు అపవర్గము. అట్టి మనస్సునందు పూజింపఁబడు శివునిపాదము అపవర్గాంచితము. నీచులను పాలించువారు నీచపులు. వారుపరమనీచులు. వారిసమూహము చేత జనులకొప్పుచున్నపాపము లేక వారిచేపూజింపఁబడినపాపము నీచపవర్గాంచిత పాపమనఁబడును. తన్నాశ్రయించినవానికి పైఁజెప్పిన శివునిపాదము యిట్టిపాపమునుగడపి ముక్తునిజేయును. ఆద్యాది "నమః" యను ధ్వనితోఁగూడినప్పుడు అనగా "శివపదాయనమః" యని చెప్పునపుడు హృదయము వాక్కు అను రెండుస్థానములు కలదై యిహసౌఖ్యమొసంగుట పరసౌఖ్యమొసంగుట అను రెండు ప్రయత్నములు గలదగును.

మ॥ భవముక్తావిక్లిష్టసిద్ధిఁ జేయఁగలవై పంచేంద్రియంబుల్ మహా
పవమానంబును మించు వేగము నఁబో స్వాధీనముం జేయ లే
క విరామంబును దానఁబొందక సదా కష్టాత్మఁ బోవంగఁ దా
శివమంత్రంబుజపించునేని వశితన్ జెందండె గౌరీపతీ॥ 31

తా॥ శివా! జ్ఞానేంద్రియములు వాయువుకంటె వేగముగా చలించును సంసారబాధనంతకంతకు వృద్ధిఁజేయుచున్నప్పుడు వానినికట్టలేకపోవుటచే నిత్యముచింతనొందువాఁడు నీసంబంధమైనమంత్రమును జపించునేని యింద్రియముల నిగ్రహించును. (అనఁగా శివ,శి,శివయనిజపించునపుడు వశి,వశియనుధ్వనిగలుగుచున్నది. గనుక వశియగునని ముఖ్యభావము.)

— శివపాదతీర్థము —

శా॥ నీపాదాంబువు తేనె తీవుగలపైని రేజగంధాంచితం
బైపాదంబులుపార్వతీవిమల హస్తాంభోజసాంగత్యమున్
శ్రీపద్మోపమయున్నిజాశ్రిత మహాచిత్తాబ్జవాసంబు దా
మేపొందున్ సతమంచుఁ దెల్పుఁగద తండ్రీ పూజ్యగౌరీపతీ॥ 32

తా॥ శివా! నీపాదతీర్థము తేనెవలె మధురముగానుండుటచేతను, తామర పూవువంటి తావిగలదగుటచేతను, కమలమువంటి పార్వతీదేవి హస్తము

యొక్క సౌంగధ్యము పాదములకుఁగలదనియు ఆవిధకస్తుల హృదయములనెడు పద్మములందు నివాసముచేయుచున్నవనియు పద్మములతో సరిపోల్చుటకు తగి యున్నవనియు చెప్పుచున్నది. (కమలములపూజయు, పంచామృతాభిషేకము చేసినచో రాజ్యము తీయుగాను తావిగలదిగాను ఉండును.)

మ॥ తమపాదంబులగొల్చువారి నమరుల్ వైష్ణవ్యములంచెంచిని
త్యముపూజించుచునుండుఁ బల్కుదురు పెద్దల్ తత్పదాబ్జంబుఁద
క్కుమలంబౌ వెలిమూర్తికుపూవును సుధన్ దైన్యంబునొందించు
నట్టిమహాశక్తి వహించియుండుటను తండ్రీపూజ్యగౌరీపతీ॥ 33

తా॥ శివా! నీపాదమనెడు పద్మము పారిజాతకుసుమముకంటె నధిక సౌగంధ్యముకలదగుటచేతను నీపాదతీర్థము దేవలోకమందలి యమృతముకంటె నధికసామర్థ్యముగలదగుటచేతను నీపాదపూజంజేసి యాపాదతీర్థమును గ్రోలిన ధన్యులను దేవతలు దైవములవలె మన్నించుదురట.

—◆విభూతి◆—

మ॥ ధవళంబౌటయుశోభ్యచిత్వములు భూత్యాఖ్యాంచితంబౌటశ్రీ
స్థవిభూతిన్ మృదునౌటమార్దవము భస్మంబిచ్చుచుంజుల్కనౌ
టవిశేషాఘభరంబుఁబాపుచుఁ క్షారజ్వాత్వాత్మియుంబౌటచే
వివిధానందమొసంగుఁదాల్పగ భస్మికేల గౌరీపతీ॥ 34

తా॥ శివా! విభూతి తెల్లగానుండుటయు,భూతి యనుపేరుగలిగియుండుటయు మృదువుగానుండుటయు, తేలికగానుండుటయు, నీకు ప్రియమైయుండుటయు తన్ను దాల్చినవారికి కీర్తిని, విమలత్వమును, ఐశ్వర్యమును, మృదు స్వభావమును, పాపభారరాహిత్యమును, పలువిధములైనయానందములనుగలిగించుననుట కు గురుతులు. భక్తిచే ధరించినయెడల మానవుని బాగుచేయుటకది యొక్కటేచాలును.

శా॥ సౌందర్యాన్వితమౌశరీరము స్వదాసస్ఫారదృగ్వాసమౌ
టందద్దోషముఁబొందునంచెఱిఁగి కష్టంబేమిరాకుండభూ
తిందాల్చెక్షేశవృషంచమూధులునభూతిఁబూనిసారూప్యముం
బొందంగల్గదెపాశ్రితులకుఁ మోక్షంబుగౌరీపతీ॥ 35

షముతో వానిని నమస్కరించి స్తుతించి ఐశ్వర్యములను బొందుచున్నారని ముఖ్య
భావము)

మ॥ శ్రితులత్యంతవిశేషభక్తి యుతులై చిత్తంబు రంజిల్లఁగా
శతపత్రంబుల నీపదాబ్జముల పూజం జేసి తత్పద్మవా
సతశోభంబునఁ దాల్చ్చి నెంచి యుపగుల్ వాస్తవ్యంబుతో నిద్రయ
ద్యుతిమున్ బొందరె తొల్లి ... గౌరీపతీ॥ 41

తా॥ శివా! గౌరీశ ... దేవ ముఖ్యముగ ... సు ప
ద్మములతోఁ బూజించి పూజను గట్టినవారు ... పూజ
ను ... నీపాదములను పద్మములవంటివనుచు ... వైతో ... ఆయ్యగు
చుండగు

స॥ అనఘా రాగదిపస్నేలుప మధుసక్షయంబు ... దోల గుణ ప్రవా
సనయుస్ ... గుణ ... ధము శ్రితిన ... తంబనం ...
... సమస్తవైక్ల ... ముగఁ ... ప్రవాంత ... సతి
... మోక్షపద మీ ... పూజ్య గౌరీపతీ॥ 43

తా॥ గౌరీ! మనస్సునందు పూజచే నీపాదపూజ చేసెడివాఁడు దానికి ... భా
గ్యము కలుగును (గంబుత్వము) రాజన్మత్తమయుండును. (ఫలాప్తి ... పు
ను) ... సాంగత్యముండును (... సాంగత్యముండును) ... న
నతో ... (... తపములవల్ల పునర్జన్మబంధముండును (...
...మునకు ఇది యుండును.) మోక్షము సిద్ధించును. (విడుదలగును) గనుక నీపా
దమే మోక్షమునకు సాధనము

మ॥ ఘనతన్ నీపదపద్మ మొప్పు భక్తస్వాంతపద్మంబుతో
డనసఖ్యంబొనరించి రమ్య గుణరాగాటంబు దీప్తి వేతసృదా
ఖ్యన మానస్సు సుహృదాఖ్యగా ... సురాగాఖ్యాంచితంబై
యొసఁగున్ మనదానికిన్ సురాగగర్వము నురక్షోనాగ గౌరీపతీ॥ 43

తా॥ శివా! పద్మమువంటి నీపాదము భక్తుని మనస్సనెడు పద్మముతో
స్నేహము చేసె దానికి ... కలుగఁ జేసినదై దానిపేరున సుహృత్తు
(మంచిమనస్సు, స్నేహితుఁడు) గాఁ జేయును అందుచేఁ దాను సురాగము

(మంచి(పేమగలది, దేవతల వృక్షము) అనెడు పేరుగలదై అనేక వరములనొసంగుచు కల్పవృక్షముయొక్క గర్వమడంచును.

మ॥ సరసీజాతరసాలపల్లవతిరస్కారంబొనర్చి జేయుభూ
ధరజాకోమలహస్తముందవిలి నిత్యంబున్ గగుర్పాటుతోఁ
గరమొప్పారెడునీపదంబుఁ గఠినగ్రావంబునంజెల్లునా
శిరముంజేర్చుచుబాధవుచ్చ నమృతశ్రీనిమ్ముగౌరీపతీ॥ 44

తా॥ శివా! పద్మముకంటెను, లేతమామిడి చిగురుకంటెను, మనోజ్ఞముగాను మృదువుగానుండు పార్వతీదేవి హస్తముయొక్క స్పర్శచే పులకరించునట్టి నీపాదములకు రాయివలె కఠినముగానుండు నాశిరము తగులుటచేనీకు సుఖముండదు. మోక్షమొసంగుటను విడువను. ఎందుకు బాధపడెదవు. వేగముగా మోక్షమిమ్ము(ఇచ్చట భావప్రకాశముచేత శివునిపాదములకు తగులురీతి తనశిరముంచి (మొక్కుచున్నట్లు భక్తుఁడు ధ్యానించుచుండునని ముఖ్యభావము.)

—♦సర్వకర్మార్పణము♦—

శా॥ ఏనిత్యంబుభుజించుసర్వమును నాహృత్పీఠమందుండినీ
వానందంబునవారగింపు చెలిదానందించునైవేద్యంబుగా
నీనాజేయుసమస్తకార్యములు నీ వేయంచులోనెంచుమా
నానాసౌఖ్యములొప్పుచుండు నటులైనన్నాకుగౌరీపతీ॥ 45

తా॥ శివా! పార్వతీదేవి యిచ్చిన తాంబూలమెంతప్రియముగాస్వీకరింతువో నేను తినుసమస్తపదార్థములు నాహృదయమునెడు పీఠముపైకూర్చొని భుజింపుము. నేనుచేయుసమస్త కార్యములు నీసేవలేయనితలంచుము. అట్లయినయెడల నాకనేకసౌఖ్యములు గల్గును.

—♦మనస్సమర్పణము♦—

శా॥ నీపాదంబునచిత్తముంచు జనముల్ నిత్యైహికానందులై
తాపంబెంతయులేకరోజులటు లబ్ధశ్రీతమున్ లౌకిక
వ్యాపారంబులలీలలట్లుమడిగింపంజాలి మోక్షాంగనన్
బ్రాపించంగలవారలౌదురు త్రినేత్రాప్రపూజ్యగౌరీపతీ॥ 46

తా॥ శివా! మనస్సు పద్మమును నీపాదములవద్ద సమర్పించు జనులు భూలోకమున సుఖముగలవారై సంతానమునొంది యావజ్జీవము సుఖముచే సంతృప్తులను దినములను లౌకిక కార్యములను చేయుచుండి గడిపి పిదప మోక్షమును పొందగలరు. (నీకు మనస్సు సమర్పించువారికి భూలోకముందే దేవత్వము లభించుచున్నదని ముఖ్యభావము)

మ॥ తరుసంఘర్షణజాతదావము బలెన్ తాపత్రయాగ్నుల్ స్వగో
చరలోలత్వభవంబులై సతతముం గాల్చన్ బ్రవృత్తించు నా
పరువుం బెట్టుచునుండు నామదికి నీపాదంబులే కైవడిన్
శరణంబుల్ శరణంబుఁ జేయుము మహాశైవప్రపూజ్యా గౌరీపతీ॥ 47

తా॥ శివా! వనమునందు కొమ్మలు రాపిడివలన అగ్నిపుట్టి యావనమును కాల్చునట్లు ఇంద్రియములందలి యాసక్తిచే ఆధ్యాత్మికాది తాపత్రయాగ్నులు కాల్చుచున్న నా మనస్సు చంచలముగున్నది దానికి దిక్కు యాశ్రయము లేదు. నీపాదమును అద్వితీయమైన రక్షకముగా జేసి నివాసస్థానముగాఁ జేయుము.

శా॥ ప్రారబ్ధాంకురమజ్ఞానసుమా అభాగంబు సంభూతమై
సారంభించె శరీరభూరుహముగా సంసారముప్పొంగినం
దారింబాపి విహారిసల్పి యలయన్ దాపత్రయాల్ సదా చేయుచు
న్నారయ్యా తడవేలనో పదము చూపవే గౌరీపతీ॥ 48

తా॥ శివా! ప్రారబ్ధమను బీజము అజ్ఞానమను భూమియందు పడుటచే శరీరమను వృక్షము పుట్టినది దానియందు మనస్సనెడి పువ్వు పూయుచుండ పూర్ణముగా పండుటచే యాపుష్పమును కొరికి తినుటకు తామరపురుగుల వంటి శత్రువులు కామక్రోధాదులు ప్రయత్నించుచున్నారు వారికి యెట్టి బాధలేక సంతోషపడునట్లు. గనుక వేగముగా నీపాదమును దృష్టముంచుము అట్లయిన వారికి స్వాధీనము కాదు.

మ॥ హరిణాంబుల్ గరమందు మస్తకమునందుం బిభ్రింగా చంద్రులన్
హారులన్ బాహువులందు గంధరమునన్ హాలాహలంబుల్ సదా
ధరియించం దగు నీవు పుణ్యహృదయా పద్మంబుల్ నా పాదంబునన్
ధరియింపన్ వెనుదీయుచుంటి వదుకు మహాత్మా పూజ్య గౌరీపతీ॥ 49

తా॥ శివా! లేడిపిల్లను హస్తమందుంచితివి గంగను, చంద్రుని శిరమం

గ్రహించితివి. సర్పములను భూషణములుగ చుట్టుకొంటివి. ఘోరమైన విషమును కంఠమునను సహించితివి. శివా! ఇన్నిటికంటె తేలికైన నా మనస్సనెడు ... బాధనుండు సహించుటకు వెనుదీయుట యుచితమా! దానిని భరింపుము.

మ॥ తనరేఖామున్నకిరాతరూపముగ దా తప్పించినాడంతకై
వునకిల్ దెచ్చునవిద్యయర్జునుడు రజముం గాంచి భోగ్నాడి కావ
తుంగ్రినిశాంతెంబులంజొచ్చి తద్ధతులచేదుఃఖించు నాయీ మన
శ్శునకంబుం గ్రహియించి యుక్తియన గొల్సునఁగట్టి గౌరీపతీ॥ 50

తా॥ శివా! అజ్ఞానమనెడు బూడిదపెంటను పొర్లుచు కామక్రోధ లోభ మోహ మద మాత్సర్యములనెడు గృహములందు దూరబడి అందు దొరకినది తిని తిరుగుచుండునట్టి యీ మనస్సనెడు కుక్కను భక్తియనెడు గొలుసుతో కట్టి నీయొద్దనుంచుకొనుము. ముందు కిరాతుఁడవై యుంటివి గాన నిన్ను ... మాటిమాటికి ... కుక్కలకలవాటు గనుక నీకంతయు ... చుండుటకు శక్తియున్నది.

మ॥ అరిషడ్వర్గము మీరి నుద్ధృత దయారాజ్యంబాక్రమించెం భయం
కరమై నీ కడగంటిచూపులను కర్గాఢంబుగా నేసి త
ద్ధరణాంబుఁ బోనరించి యేలుకొను మేతద్రాజ్యముం రాజశే
ఖరనామంబుగలాడ వైతె క్షితిరక్షాపూజ్య గౌరీపతీ॥ 51

తా॥ శివా! రాజశేఖరుఁడను పేరు సార్థకముగా నీవు కామాదులగు శత్రువులు మహోద్రేకముతో నా మనస్సనెడు దేశమును ఆక్రమించిరి. గాన వారిని నీ కడగంటి చూపులను బాణములతో సంహరించి యాహృదయరాజ్యము పరిపాలింపుము (రాజశేఖరుఁడనగా రాజులలో శ్రేష్ఠుఁడన్నియు శిరమునందు చంద్రుని కలవాడని యర్థము)

శా॥ నేనింతైన విచారమొందఁ బుట్టునా నీ గేహమా నావదిస్
వైనారీమణులాక్రమించ కొనవచ్చో ఫాలాక్షునందుం బ్రతా
పాపూనత్వము సున్నయున్న దనె నీ నానే చెలులిప్పుడుం గా
వానింటం బరితుంచిరంచనగొ రయమాన్యరై గౌరీపతీ॥

తా॥ శివా! ధ్యానము చేయుచున్నప్పుడు నీపాదములు నా మనస్సునందు ప్రకాశించుటచే నామనస్సు నీకు నివాసమైనది గదా యిట్లైన నామనస్సును పరస్త్రీలు ఆక్రమింతురను చింత నొందను ఆక్రమించు కొన్నను శివునకు పాన్పుగనుండు యిట్టి సుభగముగా స్త్రీలపహరించిరి అనలాతుల జను పేరుపెద్దదేగాని ప్రతాపములేదు అని జనులు నీయందు గౌరవముంచ దుదురు గనుక శాశ్వత నీకిదే

—♦నక్తాసమగ్రత♦—

మ॥ ఉపవాసవ్రతమూనలేను శుభకర్మోద్దేశ మేలేదికే
జపముల్ సేయఁగలేను పావననదీస్నానంబు గావింపలే
దుపకారంబొనరింపలేనొ కరికాయాక్లేశమూనండెనా
కపవర్గంబొసంగుశక్తి యిఁక నీయందుండెగౌరీపతీ। 53

తా। శివా! ఉపవాసాదులు చేయలేను పుణ్యకర్మములు చేయఁగలేను గాయత్రీమంత్రము జపింపలేను చాంద్రాయణాద్యుపవాసములు చేయలేను ఇతరులకైనను సత్కర్మ లెవ్వియు చేయలేను అయినప్పటికిని గాకరిగిపోవునట్టిది పరసుఖము బొందఁగలసామర్థ్యమేమియు నాయొద్దలేదు నాకు మోక్షమొసంగుభారము నీదే (సేవకాశ్యములు చేయకపోయినను దయాళువైన మోక్షమీయఁగల పార్వతీదేవి నీయొద్ద యందున్నదని మరియొక యర్థము.

శా॥ లెక్కింపంగనశక్యమౌ యఘములెల్లేవేమి యేటేబుస్నముల్
లెక్కింపన్ మతిచుప్పినన్ గొఱఁత లేలేవేమి యేఁ బ్రాజ్ఞతల్
లెక్కింపన్ భువనైకపావనుచుచున్ లెక్కించియాపిమ్మటన్
లెక్కింతున్ నరక్షకుండనుచుం దంష్ట్రిప్రపూజ్యగౌరీపతీ। 54

తా। శివా! ఈయాపాపములను జేసితిని క్షమింపుమని పలుమాటలని లెక్కసేయించినదానుబట్టే వీరందరు ఈ యాకొంటరు బ్రాతిదేయుమనుటకు అన్నియుఁ గొఱఁతలే పోవును ఈయాప్రాయము జేసితినని చెప్పుటకొకటి యుచే దు ఈయాసామర్థ్యము నీదయచే కలిగినదని చెప్పుటకేదియులేను గనుక నావం టిపాపిలేరని యూ నీవంటిరక్షకుండు లేడని మాత్రము లెక్కఁజేయుచుందును.

మ॥ తెలుపంజాలను దేవ! వాక్కులని యుద్దేశంబు సంపూర్తిగాఁ
దెలియంజాలను నీదు గౌరవముఁ జింతించంగ లేనయ్య మున్
గలివాట్లన్ మదినిల్పఁజాలనొకచోఁ గాంక్షింతునేనైన వా
క్కులతో నడ్వఁగఁజాలుదున్ శిశుగతిన్ గాపాడు గౌరీపతీ॥ 55

తా॥ శివా! నా స్వభావము బాలునిరీతి గానున్నది. యేమనిన నాయుద్దేశము పూర్ణము గాఁ దెలుపఁజాలను. నీగొప్పతనము తెలుసుకొనజాలను, మనస్సు నొక చోట స్థిరము గా యుంచఁజాలను. అన్నిటిని కోరుచుందును. ఇష్టము నెఱవేరనప్పుడే దుఃఖించుచుందును. గనుక శిశువును బోలినట్లు నన్ను రక్షించవలయును.

మ॥ జగదాధార యొకింత నోర్పిక యినన్ స్వాంతంబునందోర్వలే
నుగదా నీ గతిఁ బ్రోచెదో సతతమున్ బూర్ణానురాగంబునన్
దగువృష్టిన్ గలుషానిలజ్వలిత మత్తాపత్రయాగ్నుల్ శమిం
చఁగ నాపైఁ గురిపించుచుండవలయున్ సర్వేశ గౌరీపతీ॥ 56

తా॥ శివా! నాయందొక్కింతయు క్షమలేదు. అట్టినన్ను పాపమనెడు వాయువుచే మండుచున్న త్రివిధతాపములను ఘోరమైన యగ్నులు కాల్చుచున్నవి. నీవాత్సల్యమనెడు వర్షము నెల్లప్పుడు కురిపించుచుండక పోయినచో ఆ యగ్నులు మండుచునేయుండును. గనుక యెట్లు రక్షించెదవో నీదియే భారము.

మ॥ అరిషడ్వర్గముచేతఁ జిక్కుటను దారైశ్వర్యపుత్రేషణా
స్థిరపాశత్రయబద్ధమూర్తినయి దుశ్చింతాంధతన్ బొందిత
ద్దురితప్రస్తరబంధినౌచు భవపాథోరాశిలోఁ గ్రుంకితిన్
శరణం బెయ్యది లేదు బ్రోవుము మహేశా పూజ్య గౌరీపతీ॥ 57

తా॥ శివా! కామాదులను అర్గురుశత్రువులను జయించలేక వారికి చిక్కిపోతిని. వారు దారేషణము ధనేషణము పుత్రేషణము అను మూఁడుపాశములతో నన్నుఁగట్టి విదపమరాలోచనమనెడు అంధత్వము కలిగించి పాపమనెడు పెద్ద బండరాతిని మెడకు వ్రేలగట్టి సంసారమనెడు సముద్రములో త్రోసివేసిరి. నీవుతప్ప రక్షకులెవ్వరులేరు. నన్ను కాపాడుము.

శా॥ సర్వంబున్ నెఱవేర్పఁ జాలినది నా సామర్థ్యము శాస్త్రలో

గర్వింతున్ బలుసార్లు యత్నము వృథంగా నైనచో దూఱుదున్
సర్వేశున్నిను నాప్రవర్తనము హాస్యస్థానమైయొప్పెనీ .
దుర్వృత్తుల్ వదలింపు భక్తజనబంధూ పూజ్యగౌరీపతీ॥ 58

తా॥ శివా! ప్రయత్నము కొనసాగినప్పుడు నాసామర్థ్యముచే జరిగినదని గర్వించుచుందును. అట్లు నెరవేరనప్పుడు భగవంతుఁడు నెఱవేర్పలేదని నిందింతును. గనుక నాప్రవర్తనము నవ్వఁదగియున్నది. ఇట్టిచెడుగుణములఁ బోఁగొట్టి మంచిబుద్ధినొసంగుము.

మ॥ అలశార్దూలగజాజినంబులు కపాలానేకహారంబులున్
జిలువల్ చాల భయంకరంబులగు టన్నీ పాదపంకేరుహం
బులనే భావమునందునిల్పఁ గొనుచున్ బూజింతుఁబై దేహమున్
దలపంజాలను భీతిమాన్పుము మహాత్మా పూజ్యగౌరీపతీ॥ 59

తా॥ శివా! నాకుభయము మెండుగానున్నది. నీవుధరించిన పెద్దపులితోలు, ఏనుఁగుతోలు, పునుకలపేర్లు పాములు భయంకరములగుటచే నీపాదములనేధ్యానించి మీదుభాగమును ధ్యానింపలేకున్నాను. నన్ను భయరహితునిగాఁ జేయుము.

శా॥ ఆశల్ ప్రాకుచునుండు నాశలల కార్యప్రజ్ఞయాసున్నయు
యాశాభారము ఘోరమందుఁగలయీర్ష్యాసూయలో మీఱినా
నాశత్రుత్వ మెసంగుచుండు నిఁక శాంతత్వంబొకింతైనలే
దీశామానసశుద్ధియున్ బరసుఖంబీవిమ్ము గౌరీపతీ! 60

తా॥ శివా! ఎక్కుడుకోర్కెలాకసమంతటి గొప్పవెన్నియుగలవు. తద్విషయమైన కార్యములందు సామర్థ్యమెంతమాత్రములేదు. ఆయాశాభారము దుర్భరమైయున్నది. అంతటితో నేకాక వానివలనజనించిన ఈర్ష్యాసూయలచే పలువురియొద్ద విరోధము కలుగుచున్నది. ఇందుచేమనశ్శాంతి రవ్వంతైనలేదు. గనుక చిత్తశుద్ధినొసంగి మోక్షమొసంగుము.

మ॥ తలఁపుల్ భిన్నములాయెఁ బల్కులకునే తద్వాక్యముల్ భేదమై
వెలసెన్నాదుప్రవర్తనంబులకిఁకన్ వేఱయ్యెఁదద్వర్తనం
బులు సంప్రాప్తములౌఫలంబులకుసంపూర్ణంబుగాఁ ద్వైతక్కృపా

కలితాపాంగసమీక్షఁ బొందకునికిన్ గాపాడు గౌరీపతీ॥ 61

తా॥ శివా! దయతోఁగూడిన నీకడగంటిచూపు పొందకుండుటచే నా యూహాంకురితగినట్లుగా నోటినుండిమాటలు వచ్చుటలేదు. ఆమాటలకు తగురీతిప్రవర్తనముండలేదు. ఆప్రవర్తనమునకు తగురీతి ఫలితముగలుగలేదు. గనుకనన్ను రక్షించుము.

మ॥ కనలేకుంటిని సౌఖ్యమైనగతిఁ ద్వత్కారుణ్యదూరుండనై
నను నేఁ గన్గొనలేక సంతతము చింతామగ్నతావృద్ధికై
మనమందెన్నియొ కోర్కెలల్లుకొనఁగా మక్రోధలోభాదిబం
ధనసంప్రాప్తుఁడనౌటఁ బ్రోవవలెనన్నా నన్ను గౌరీపతీ॥ 62

తా॥ శివా! నీదయనుబొందకుండుటచే ఆత్మజ్ఞానములేనివాడనై చింత నధికముజేయునట్టి పెక్కుకోర్కెలు మనస్సునందువ్యాపించుటచే కామక్రోధలోభమోహమదమాత్సర్యములు అను బంధనములు కలవాడనై సౌఖ్యమైనమార్గమేదియో తెలిసికొనలేకున్నాను గనుకనన్నురక్షింపుము.

శా॥ ఆకైవల్యపురంబుఁ జేరఁజను నాకడ్డంబుగానుండిచీ
కాకుంబొందగఁ జేసెఁ ద్రోవఁగలువక్త్రాభృత్సమూహంబునీ
వీకష్టంబును బాపనెంచి స్వకటాక్షోత్థావిమానంబునన్
వేకూర్చుండఁగఁబెట్టి చేర్పనను దండ్రీపూజ్యగౌరీపతీ॥ 63

తా॥ శివా! పాపములు అనుపర్వతములు మోక్షమార్గమందడ్డముగా నుండి వెళ్లనీయకున్నవి. నీకడగంటిచూపనెడు విమానమున నన్నుకూర్చుండబెట్టితీసికొనిపొమ్ము.

మ॥ ఘనరోగంబులమాన్ప వైద్యుఁడజనున్ గంభీరవిద్యాప్రవీ
ణునిఁ జేయంగల యొజ్జకీర్తిధనమున్ బూర్ణంబుగాఁబొందుటన్
గనుచున్నారముఘోరపాపినిననున్ గాపాడుటే గొప్పకా
వునజాలంబది యేలమోక్షమిడు శంభూ పూజ్యగౌరీపతీ॥ 64

తా॥ శివా! భయంకరమైనరోగముల బాగుచేసినవాడే గొప్పవైద్యుడు. మందబుద్ధిగలవానికి విద్యనేర్పినవాడే మహోపాధ్యాయుఁడు. గనుకనావంటిమ

దోషాపిని కాపాడినచో మీయందుఁగల పతితపావనత్వము వెల్లడియగును.

మ॥ అమరబ్రహ్మర్షిపర్షులెల్ల పుడమందానందసంవీప్తులై
విమలస్తోత్రముఁ జేయుచుండవిను నీవీపుల్ కఠోరంబులై
కమనీయంబులు గానిమన్నుతుల నాకర్ణింప నిట్లొప్పునా
కమృతంబిచ్చిన నూరకుండెదమహాత్మా పూజ్యగౌరీపతీ॥ 65

తా॥ శివా! దేవతలు బ్రహ్మర్షులు రాజర్షులు గొప్పసంతసముచేఁ జేయుచున్న మనోజ్ఞమైన స్తోత్రములను వినునట్టి నీకర్ణములు కఠినములై సొంపుగా నుండ నినాజేయుస్తోత్రములు విని యెట్లుసహింతువు. మోక్షమిచ్చువరకు ప్రేలుచుందును. గావున శీఘ్రముగా ముక్తినొసంగుము.

—♦వైరాగ్యము♦—

మ॥ సుకమొక్కింతయులేదు లోకగతులన్ జుట్టంబులెల్లన్ మహా
ధికసంక్షోభమొనర్చు వారెధనముల్ తెంపేమియున్ లేనిసే
వకవృత్తింగలిగించు నాశలు తనూబంధంబులైయుండుఁదా
వకసాయుజ్యమొసంగి బ్రోవవలెదేవా పూజ్యగౌరీపతీ॥ 66

తా॥ శివా! పుత్రమిత్రకళత్రాదులు చిత్తచాంచల్యమొసంగుచున్నారు. ఐశ్వర్యములు సంతతసేవకునిగాఁ జేయుచున్నవి. కోర్కెలు సంకెలలగుచున్నవి. కనుక లౌకికవ్యాపారములందు సుఖములేదు, నీసమీపవర్తిగాఁ జేసి రక్షింపుము.

మ॥ కలుముల్ నిత్యములో సతీసుతులునన్ గాపాడువారో యశ
స్సులుసౌఖ్యంబు నొసంగునో పదనస్తోత్రంబు లాత్మశ్రమం
బులఁబోగొట్టునొ శాస్త్రవాదములు సంపూర్ణాయురారోగ్యముల్
గలుగంజేయునొ నిత్యసౌఖ్యపదమున్ గల్గించు గౌరీపతీ॥ 67

తా॥ శివా! యీయైశ్వర్యము లశాశ్వతములు. యీయాలిబిడ్డలు రక్షకులుగారు. కీర్తులుసౌఖ్యమొసఁగవు. ముఖస్తుతులు అనుభవించుశ్రమంబవహించవు, శాస్త్రవాదములు పూర్ణమైన ఆయురారోగ్యము కలిగించవు. గనుక నిత్యానందమైన కైవల్యమొసంగుము.

మ॥ ఘనపాతాళజలంబుఁగోరి నతమున్ క్ష్మాఁదద్రివ్యూరీతిన్ మహా
మణులన్ బొందగవార్ధిఁజల్లుగతి సామాన్యుండనై సౌఖ్యకాం

ఘనసంసారము సల్పుచుండి బహు దుఃఖంబొందుచున్నాఁడ [illegible]
ననికాయమ్మును శాశ్వతమ్మనఁగ [illegible] మిమ్ము [illegible] గౌరీపతీ 68

తా॥ శివా! నాలుకెజలము కావలయునని [illegible] వ్యవచ స్ఫటిక శిల్పములు కావలయునని సముద్రము చల్లనట్లు [illegible] సౌఖ్యముకలదని సంసారముఁజేయుచు దుఃఖమనుభవించుచున్నాను. గావున నిత్యసుఖమునకు స్థానమైన మోక్షమొసఁగుము.

మ॥ దవినేలన్ బహుకైవడిన్ వెలయుసైకతస్థాంతమున్ జూడనే
నవివేకంబువహించి సుందరమున భంగావళుల్ సరింపంగఁజే
యవలెన్ స్నానమటంచు నేఁ జనుగతిన్ ద్వద్ధ్యానంబుఁబోనాడి సౌ
ఖ్యవిహీనాత్ముఁడనైతిఁ బ్రోవుము మహాత్మా పూజ్య గౌరీపతీ॥ 69

తా॥ శివా! ఒకచో నిల్చిచూచిన దూరమందు ఆ ఇసుకభూమి నంటినట్లు కనిపించును. అచ్చటికి పోయిచూచిన మఱింతదూరమందున్నట్లు కనిపించును. అయ్యది నిజముగా భూమిని తగిలియుండక పోవుటచే నెంతదూరము వెళ్ళినను సముద్రపు మాసమే అట్టి యాకారమింతయు లేదు అయినను ఉన్నట్లు కనిపించుటచేత యంతయును నేను చూచివచ్చినవాఁడనై అలలు తోయిన పిదప సముద్రస్నానము చేయుదునని తలంచునట్లు తనువది భగవద్ధ్యానము చేయుదునని యెంచి కష్టము పాలైపోతిని. నన్ను రక్షింపుము.

—♦ భక్తోత్కంఠ ♦—

శా॥ పాద్యంబయ్యెను నా ముదశ్రువులు నాపల్కుల్ సదాస్వాగతా
వాద్యధ్యానములయ్యె నాపనులు సేవాపంక్తిగానయ్యెర
మ్యోద్యానంబులయెప్పె నా మనము నా యొప్పైన మేనంతయున్
హృద్యంబౌ గృహమయ్యె నీకనుచు నే నెప్డింతు గౌరీపతీ॥ 70

తా॥ శివా! నాయానందబాష్పములతో నీపాదములను కడుగుట యెన్నడు ప్రాప్తించునో పూజాసమయమున వాయించు వాద్యములుగా నీకు నా వాక్కులెన్నడుపయోగపడునో. నేను చేయు సమస్తకార్యములు నీసేవలుగా నెన్నఁడౌనో. ఉద్యానవనమందు విహరించునట్లు నా హృదయమునందెన్నడు సంచరింతువో నాదేహము నీకు మనోజ్ఞమైన నివాసముగా నెన్నఁడౌనో.

మ॥ నిరతంబున్ భవదర్చనావిధి నమేనిన్ స్వాంతమున్ దద్వత్పదాం
బురుహధ్యానమునందు వాక్కు సుభవత్పుణ్యాహ్వయోచ్చారణ
స్థిరతన్ నిల్పెడు భాగ్యమెన్నటికొ యిస్సీ యాయువెల్లన్ వృథా
పరువెత్తెన్ గద యైహికంబులకె దేవా పూజ్య గౌరీపతీ 71

తా॥ శివా! నిత్యము నాశరీరము నీపూజయందును, మనస్సు నీపాదపద్మములను ధ్యానించుటయందును, వాక్కు నీనామమంత్రము జపించుటయందును ఉపయోగించు భాగ్యమెన్నడు కలుగునో. అయ్యో వృథాగా సంసారకార్యములయందే జీవితకాలమెంతయో గడచిపోయినది.

మ॥ మనమందున్ భవదాకృతిన్ గని సుఖోన్మత్తుండనై యుండనన్
గనువారీతడు బాధితుండనుచు భీగ్రస్తాత్ముడేతం దముభూ
తనివాసుండనుచున్ జడుండనుచు చిత్తభ్రాంతుడంచున్ బ్రమో
దనశూన్యుండనుచున్ వచింతురెపుడీశా పూజ్య గౌరీపతీ 72

తా॥ శివా నామనస్సునందు నీరూపము ప్రత్యక్షముగాఁ జూచుటచేత పొందినయానందముచే ఒడలెరుఁగనివాడనై యుండఁగా నన్నుఁజూచిన వారిలో కొందఱు క్షతముచే బాధింపఁబడినవాఁడనియు మఱికొందఱు భయము చెందినవాఁడనియు ఇంకకొందఱు పిశాచగ్రస్తుఁడనియు మఱికొందఱు మందుఁడనియు అటుపై కొందఱు పిచ్చివాఁడనియు మఱికొందఱు ఎందుకుపనికిరానివాఁడనియు పలుకునట్టిభాగ్యమెప్పుడు సంప్రాప్తించునో.

—♦ధ్యానము♦—

మ॥ దనమెల్లన్ దనమేదహించుగతి సంతాపాకరంబైనయీ
భవసేవన్ భవసేవమాన్పనని త్వద్భక్తుండనైమానసో
పవనంబున్ బవనంబులట్లు సుఖముల్ ప్రాపింప నెప్డున్ హిమా
మవతింగూడి చరించుమయ్య యని నిన్ బ్రార్థింతు గౌరీపతీ 73

తా॥ శివా! అడవిని కారుచిచ్చు కాల్చురీతిగా దుఃఖమునకు స్థానమైన సంసారముయొక్క కొలువును నీకొలువుపోఁగొట్టునని యెంచి నీకుభక్తుఁడనైతిని. ఉద్యానవనమందు వాయువులు వీచునట్లుగా నామనస్సునందు సుఖములు ప్రసరించుటకై పార్వతీదేవితోఁగూడ నీవానందమునందు సంచరించుము.

మ॥ నినునా మానసమందు నిల్పుకొని నిదన్నిన్నేమి బంధింతునో
నిన్నుభాషించెద బిచ్చగాడవనుచున్ నిన్ జుల్కఁగాజూతునో
• నిను సేవించెద నెంతయున్ జనువుచేసి కేనిన్ జెప్పనీ
కను మానంబది యేల చిమ్మచటికి యవ్యా పూజ్య గౌరీపతీ॥ 74

తా॥ శివా! నిన్నుగట్టిగా కట్టివేయను. బిచ్చమెత్తుకొనువాడవని చుల్కనగా చూతును. నీకైనను చెప్పను. నా మనస్సునందు నిల్పి గౌరవింతును నీకేళ్ళకే యాసించితిని. రక్షించకుండ నాయొద్దకురమ్ము.

శా॥ ఏదిక్కున్ గలిగించునో దనుజాట్లీతండు పవిత్రత్వమే
నౌచోసంచుఁ దలంచి కష్టడ వో దేవా లేవి కే కోరికల్
నా చిత్తాబ్జము నీపదాబ్జముగ నేనాడయ్యెనో యాడసం
జేసెం జెన్ జగత్ప్రత్యక్ష మోక్షమును దండ్రీ పూజ్య గౌరీపతీ॥ 75

తా॥ శివా! ప్రత్యక్షమైన మోక్ష సామ్రాజ్యము మొదలుగాగల రాక్షసులకిచ్చెడు నష్టమైన కర్మమునకు గౌరీశా చిక్కి తెచ్చిపెట్టెనోయని సంశయించి దర్శనమీయవన్నా చేకొని మనస్సుండినగా సంకల్పముండుట అది పద్మమునంటి నీపాదపద్మమైపోయినది గనుక కాంక్షలెవ్వియులేవు దర్శనమొసంగుము.

మ॥ నిజభక్తావళి వాద్య కీర్తన మహానృత్యంబులన్ నిత్యమున్
భజనంబున్ సలుపంగ గౌరీ వరివాక్యాత్ మున్ జూపినా
గజరాజానన బాహులేయులు దరిన్ గాంచి యుల్లసిల్లు శ్రీ
రజతాద్రిన్ వసియించు నీవున్ ప్రతిక్షణంబులు గౌరీపతీ॥ 76

తా॥ శివా! ప్రమధులు నృత్యగీతవాద్యములతో నిత్యము భజనముచేయుచుండగాను, పార్వతీదేవి పరిహాసోక్తులాడుచుండగాను వినాయకకుమారస్వాములు సమీపమునందుండగాను కైలాసపర్వతమున సంతోషముతో నున్న నీవిష్ణుడు నాకు ప్రత్యక్షము రావలయును.

—◆దర్శనము◆—

మ॥ కనుగొంటిన్ భవదీయ రూపము శిరోగంగాప్రవాహంబుపా

వనశీతాంశువతంసమున్ ధవళమున్ వామార్ధకాత్యాయనిన్
ఘనఫాలాంబకమున్ గటాక్షగత వీక్షాశాంతమున్ బొందెదన్
జననంబిప్పుడు ధన్యతన్ దిరుగ దీశా పూజ్యగౌరీపతీ। 77

తా॥ ముల్లోకములకధిపతివైన శివా! శిరమునందు గంగాచంద్రులతో శోభిల్లుచున్నదియు తెల్లగానుండునట్టిదియు యెడమభాగమందు పార్వతీదేవితో నొప్పునట్టిదియు నుదుటనేత్రము గలిగినట్టిదియు శాంతమైనకడగంటిచూపుగలిగినట్టి నీరూపము గాంచి ధన్యుఁడనైతిని.

మ॥ నిరతంబున్ నిజభక్తసత్వమనముల్ నీరూపమందుంటఁ బాం
డురవర్ణంబది పొందెనేమొ మదినిండన్ శేషభక్తప్రియ
త్వరసంబంత యుఁబైకివచ్చుటను శోభింపఁబయ్యెనో లేక కీ
ర్తిరమాకౌఁగిటనుంటఁ దెల్లఁబడెనో శ్రీకంఠగౌరీపతీ 78

తా॥ శివా! నీరూపము నిత్యము భక్తులయొక్క సత్వగుణముతోఁ గూడిన మనస్సులందుండుటచే ధవళమైయుండవచ్చును లేక నీమనస్సునిండి పొంగి మిగిలిన భక్తవాత్సల్యరసము పైకి వెడలుటచే నట్లుకావచ్చును. అట్లుకానిచో సతతము కీర్తికాంతయొక్క కౌఁగిటనుండుటచే తెలుపైయుండవచ్చును.

—♦ఆనందాశ్రువులు♦—

మ॥ దరహాసంబిడు కొత్తసీవిపుడు మత్స్వాంతంబునందుండియుం
తర దేహంబుఁ గృపారసంబునఁ బవిత్రింబొనటుల్ శ్రేయ స
త్వరహాగాంగజలంబు నేత్రములనుండ్ బాష్పాఖ్యతోఁ బాయుచున్
బరిశుభ్రింబుగఁ జేసెనైనవుర దేవా పూజ్యగౌరీపతీ 79

తా॥ శివా! నీవు చిఱునవ్వుతో లోనుండి దయారసముచే నాహృదయకమలము పవిత్రము చేసితివి. శీఘ్రముగా నీశిరమునందలి గంగాజలము ఆనందబాష్పములను పేరుతో కనులనుండి వెడలుచు నాశరీరమును పవిత్రము చేసినది

—♦భక్తవాత్సల్యము♦—

మ॥ భువనంబుల్గలకుక్షితో వెలయు శంభూ! స్వల్పమౌ భక్తహృ
ద్భవనంబందెటులున్నవాఁడవో భవద్భారంబు కింతైననుం

చవ్రభక్తావళికింతనీదు శ్రితవాత్సల్యంబు లెక్కింపకే
మ్రుంగ నాలిప్పు లిపల్కుచుండెదవు సదామయాధోక్తి గౌరీపతీ॥ 80

తా॥ శివా! నీవు సమస్తలోకములను కుక్షియందుంచుకొన్నవాడవగుటచే మహాలోకస్తుతుఁడవు అట్టి నీవు వ్యవహారము సహించుకొనుచు శరణార్థి భక్తులకు నామముల చిన్న గ్రామములందుంటచే నీకు వాత్సల్యము వెల్లడి యగుచున్నది. అయ్యో! యిట్టి నీ దేవుని తెలిసికొనని మూఢులమై మేమువర మును ప్రతిక్షణము త్వరపెట్టుచుందుము గదా.

మ॥ ఘనమైనట్టి తపంబుఁ జేసినఁ గదా శైలేంద్రభవత్పాదసే
వనమున్ పార్వతికిట్లు కొండ ఉమమహావన్నాత్ములై త్వత్కృపా
ప్రేమమునన్ గొందిరి నేను ఘనస్వేడను నాస్వాంతంబు గంభీరమై
సహనీపుండుటకిచ్చగించితివి ఇచ్ఛామూర్తి గౌరీపతీ॥ 81

తా॥ శివా! పార్వతీదేవి ఘోరమయిన తపము చేసినపిదపఁ గదా నీయను గ్రహము పొందఁగలిగెను. శ్రీయాళుఁడు జ్ఞానరాజు మొదలుగాఁగల భక్తులు కూడ ఘోరకష్టములనుభవించిన పిదప నీదయను పొందఁజాలిరి. నామనస్సు గంభీరమై నాకు ప్రసన్నుఁడవై నీవు దానియందుండుట కంగీకరించితివి గదా దేవా.

మ॥ అలయజ్ఞానమహాగభీరతయు మోహావర్తసంఘాతమున్
గలుషాదుల్ బహుజన్మభంగములు దుఃఖస్ఫారకీలాలమున్
గలసంసారమహాబ్ధి నెంతయు జగద్గర్భుండవౌ నీవు లో
పలనుంచన్ బహుసూక్ష్మకుల్యగ భవద్భక్తాళి గౌరీపతీ॥ 82

తా॥ శివా! అవిద్య యనెడు లోతును మోహమనెడు సుడిగుండముల సమూహమును పాపములనెడు తరంగములును జన్మములనెడు భంగములును గల దుఃఖమనెడు నీటిని గల సంసారసముద్రమును చిన్నకాలువగా నెంచు గురు మహాప్రవాహములోఁ గూడిన లోకములను కుక్షియందుంచుకొన్న నిన్ను హృదయమున తెలిసికొని దాచుకొన్న నీభక్తులకట్లు తోఁచుట అబ్బురమా కాదు.

మ॥ చలియుఁ బోవేశి [illegible]
వలుశ [illegible]
బలశ [illegible]
గలుగ [illegible]

తా॥ [illegible]

[illegible]

మ॥ [illegible]

తా॥ [illegible]

అహా! [illegible]

మ॥ వర హోమాది [illegible]
గిరి [illegible] భార [illegible]
[illegible]
వరిత్ర ప్రసిద్ధిన మహాయింతి [illegible]

తా॥ [illegible]

ము॥ కులభక్తులు [illegible] భూషణములంచు [illegible] చూపు [illegible] పదిం
బులభూషావయమంచు [illegible] నంబాదువా

దలనాసికులం జేసి చేయుమప్పు భవప్రీతిక్షణస్వర్ణము
ద[illegible] [illegible] [illegible]ములశ[illegible] ప్రాజ్య గోపతీ॥ 86

[illegible] [illegible] [illegible] చెవిసలు గాను, మూపులను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]సంగిసంగుకా [illegible]లుగా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మూపుల [illegible] [illegible] [illegible] కనకాభిషేకము చేయుచున్నవు, (మహోన్నత [illegible] [illegible] [illegible] కనకాభిషేకము చేయుచుండును. వస్త్రముధావముచే భక్తులభ [illegible] [illegible] చే [illegible]ంచుచుండును.)

మ॥ [illegible] [illegible] [illegible]నానందిశోభ్యమున్నించుగా
[illegible] [illegible]గతిన్ [illegible]ము చెల్వొందన్ [illegible]వు
[illegible] [illegible] [illegible] దక్షధ్యానంబులన్ జేయుగా
[illegible] [illegible] సుధావర్షంబు గోపతీ॥ 87

[illegible] [illegible]! [illegible] [illegible] భక్తులందు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కైలాసపర్వతము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]ము [illegible] మేఘము[illegible] [illegible] [illegible] [illegible] ప్రకాశించుచుండును. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]చే [illegible] [illegible]ఉండును [illegible] [illegible] [illegible] [illegible] మూపునందు అమృతవర్షము [illegible].

మ॥ [illegible] [illegible]కాంతమైనను నిన్ను [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]తంబులను [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] గోపతీ॥ 8ర

[illegible]! కైలాసపర్వత[illegible] మహోన్నత[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మహోన్న[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిత్య. [illegible] [illegible] [illegible] సులభముగానే యొసంగుదువు.

మ॥ భవదాకారము భక్తలోచనములన్ ద్వత్ప్రీతివాక్యాళి తే
చ్ఛ్రవణంబున్ నిజశీర్షచంద్రరుచిత్వగ్వ్యింద్రియంబున్ పదాం
బుజ్జిహ్వన్ వినువాకతమ్మిగమి తావుల్ ఘ్రాణముల్ స్పృష్టిం జే
యు వశిత్వంబును బొందిఁజాఁరో మహాత్మా పూజ్య గౌరీపతీ॥ 89

తా॥ శివా! నీభక్తులు సుభముగా నింద్రియములను లౌకిక విషయము లయందు పోకుండ నిగ్రహింతురు ఎట్లనిన నీరూపము నా నేత్రముల నాకర్షించుచున్నది. నీవు పలికిన వాక్యములు నా కర్ణములు నాకర్షించుచున్నవి. నీశిరస్సునందున్న చంద్రుని కాంతి నా త్వగింద్రియము నాకర్షించుచున్నది నీ పాదతీర్థము నా జిహ్వను నాకర్షించుచున్నది నీ శిరమునందున్న నాలోని పద్మముల వాసనలు నా ఘ్రాణము నాకర్షించుచున్నవి

శా॥ స్వాంతక్షేత్రకలకల్పితాంబుజమునన్ ద్వద్భక్త్యాల వాలంబునం
దంతర్ధ్యానకృపీట సేచనము నిత్యంబొందుచున్ శాశ్వత
క్ష్మాంతాకల్పల తాప్తిలంజలుల్ మోక్షంబన్ ఫలంబిచ్చువే
దాంతోక్తంబగు కల్పవృక్షమవుగా వాసీవు గౌరీపతి॥ 90

తా॥ శివా! భక్తుని హృదయమనెడు భూమియందు నాటబడి భక్తియనెడు పాదువందు పార్వతీదేవియనెడు కల్పవల్లితో నొప్పుచుండి నిత్యము ధ్యానమనెడు నీటిపోతను బొందుచుండి మోక్షమనెడు ఫలమునిచ్చెడు కల్పవృక్షమవని ఉపనిషత్తులవలనఁ దెలియఁబడుచున్నది.

త్రికరణశుద్ధి

మ॥ మనమందెంతయుఁ జోటునుంచక భవన్మాన్యస్వరూపంబునిం
డెనుబంచాక్షరి యాస్యగహ్వరమునన్నిత్యంబు గ్రీడించు మం
డెను రుద్రాక్షవిభూతులాత్మపయినిండెన్ బూర్తిగా నింకఁబో
యెనో నాకల్మష మిల్లులేనిదయి తండ్రీ పూజ్య గౌరీపతీ॥ 91

తా॥ శివా! మనస్సునందు నీరూపము వాక్కునందు ప్రణవసహితమైన పంచాక్షరిమంత్రము కాయముపై విభూతి రుద్రాక్షమాలికలు సంపూర్ణముగ నుండుటచే చోటులేనిదయి నాపాపమెచ్చటికో పోయినది. గనుక త్రికరణశుద్ధి గల్గినది.

మ॥ ఘనరత్నాంచిత హేమపాత్రమునన్ గాల్యోత్థసామాన్యభా
జనలోభంబు వహింపనేల యెవ్వాఁడో స్వాదంబు చేదప్రిభా
దిగ్ వాడక్షుద్రసారమ్ముఁ గోరు నగరీ స్నిగ్ధపదపద్మాంబుజే
రినవిభ్రాంతచిత్తరంగములఁ జెనదిగ్ నొండొ ప్రాజ్ఞ గౌరీపతీ 92

తా॥ శివా! రత్నమయము తో వెండి ముత్తె ఎంగిలి [illegible] విశాలమగు [illegible] సామాన్యమైన [illegible] కోరుకొనుచున్నాను. అట్లు [illegible] చేసిన [illegible] అట్టి పాదములను [illegible] కోరుకొనుచున్నాను [illegible] యుండును.

మ॥ [illegible] నవ్వినన్ [illegible] వ్యాపించినన్
[illegible] దయాజనమున్ [illegible] వద్దన్నను
[illegible] తంబుల [illegible] నాగ్రాతంబు [illegible]
[illegible] ప్రాజ్ఞ గౌరీపతీ [illegible]

తా॥ [illegible] వచ్చు [illegible] సన్నిధానమునకు [illegible] హితులు [illegible] వస్తుసంపదయు [illegible] విశ్వాసము [illegible] పాదస్మరణము మాత్రము విడువను

—క్షుద్రదేవోపాసనము:—

మ॥ అలుకాల్పవదేవాళిపాలమున నాత్మ్యప్రాంగ [illegible]
బులు వృద్ధిం గని వద్యాదిప్రియవ సంప్రాప్తానహ్యాంబుదేఁ
దలలందాలమ్మనుండగాఁ జపలచిత్తస్థ్నచగిరాత్మాని
[illegible] టొప్పగువాడేనా ప్రాజ్ఞ గౌరీపతీ॥ 94

తా॥ శివా! [illegible] వంటి [illegible] పార్వతీదేవియు [illegible] వెలిగించరమూ [illegible] యాగాదిముచేసి [illegible] ఫలములు [illegible] తగులు [illegible] సంక్షేమ [illegible] చంచల

నెట్టు చేర్చఁగలవాఁడ వింతియకాక నీవాక్యంబునచే యున్నిరూపములై కపటవా టిక [illegible] గౌరీపతిశతకము తెలియుచున్నది

మ॥ అమలజ్ఞాన మహామధంబు భవగో గర్తుండనై యాన్నచోఁ
బ్రమదంబొప్పను పానమాయెను భవత్పాదాబ్జముల్ సేవితం
త్వము నాపేక్షణ చంచరీకములు శ్రద్ధాప్రాప్తిచేఁ గాంచి మో
దముతో [illegible] గౌరీపతీ॥ 100

తా॥ శివా! ప్రతిదినము [illegible] పద్మములు [illegible] సంపాదించిన [illegible] తేనెను [illegible] ముచే పీడింపఁబడినవాఁడనై ఆత్మజ్ఞానము [illegible] సేవించుచు [illegible] పానముగా [illegible] (అత్యగాధమైన [illegible]) [illegible] మోక్షసాధనము।

శా॥ మచ్చిత్తోక్త [illegible] కృతాఘములవే మాన్యంబు [illegible]
మచ్చింతాత్మ భవచ్ఛివ [illegible] గిరి [illegible]
మచ్చైతన్య [illegible] ధృతి యుష్మ [illegible]
నిచ్చో [illegible] పూజన్ గౌరీపతీ॥ 1[illegible]

తా॥ శివా! [illegible] యంగుష్ఠ [illegible] జూచి [illegible] పాపములు [illegible] గౌరీపతీ [illegible] చిల్లాకపోవునది [illegible] కారము తొలఁగిపోయినది, [illegible] దయుఁడనైయున్నాఁడను

మ॥ ధరణాధ్యాస సమర్పనంబనెడు [illegible] భవ
త్కరుణావర [illegible] గుంటయావాల్మీక [illegible] సస్యంబులు
ర్వగ [illegible] యాతపంబుఁ బరిస్తంభించిన యానాఁడు నా
మరుభూమిం జనవృద్ధిఁ [illegible] గౌరీపతీ॥ 10[illegible]

తా॥ శివా! [illegible]యమునెడు ఎండచే ఎండిపోయియున్న [illegible] వక్షస్థలప్రదేశముపై నీపాదధ్యాన పూజయను తొలకరి [illegible] ఘనమను వర్షము పడుటంజేసి ఆత్మజ్ఞానమను సస్యము పెరిగినది.

శా॥ స్వాంతాకాశమునందుఁ బాపజలద వ్రాతంబు గ్రమ్మన్ వ్యథా
ధ్వాంతంబుల్ మితిమీర నెవ్వడయినన్ ద్వత్పాదసంకీర్తన
చ్చింతా వాతసహాయతన్ బడయకే చిద్రూపమార్తాండునిన్
స్వాంతైనన్ దెలియంగఁ జాలునొకో తండ్రీపూజ్యగౌరీపతీ॥ 103

తా॥ శివా! ఆకాశమువంటి నా హృదయమున మేఘములవంటి పాపములు క్రమ్ముకొనియుండగా చీఁకటి వ్యాపించుచున్నట్లుగ దుఃఖము పెరుగును. అట్టిసమయమున పెనుగాలివంటి నీపాదధ్యానము యాపాపములను పోగొట్టును తగుసమయమున సూర్యునిఁ జూచునట్లు పరమాత్మను తెలిసికొనఁగలరు.

శా॥ రోగంబుల్ మితిమీరియెచ్చెఁ దొలిసరోగ్యత్వమున్ బిమ్మటన్
రాగద్వేషములల్కఁ బోరు తతివైరాగ్యంబునేఁ జెందితిన్
బోరైపాపము సూపెనీయడుగుఁ ద్వత్పాదప్రకాశంబునన్
వేగంబేవనఁ జేర్చెఁ దత్పదము తండ్రీపూజ్యగౌరీపతీ॥ 104

తా॥ శివా! మొట్టమొదట రోగములు కలుగుటచే ప్రకృతిదత్తమైన భోగము విడిచి ఆహారాదినేమము కలవాడనైతిని పిమ్మట రాగముద్వేషము ఒకటి కొకటి మితిమీరి శాంతిని పోఁగొట్టుటచే శాంతి హేతువగు వైరాగ్యమును పొందితిని. పాపము లధికమగుటచే భీతికలవాడనై నీపాదమును ధ్యానించితిని ఆప్రయత్నము తుదకాత్మజ్ఞానము కలిగించినది.

ప్రకృతి

శా॥ మేనెల్లన్ దెలుపైనఁ గంధమునఁ దా మీరెంగదా నల్పుగ్రీ
ద్వాణాగంబును రాజతాచలము చాపంబున్ గృహంబైనగీ
ర్వాణాధీశుఁడవైన భిక్షుకుఁడవా భంగిన్నిమస్ బొందెను
జ్ఞానాంగుండవెయైననాప్రకృతి యజ్ఞానాంత గౌరీపతీ॥ 105

తా॥ శివా! నీసగుణమూర్తి యంతయు తెలుపైనను కంఠముమాత్ర [illegible]యున్నది. బంగరుకొండధనువుగాను, వెండికొండ యిల్లుగాను [illegible],

[illegible] దివ్య మైన [illegible] మైనది మాయాశక్తితోఁ గూడియున్నది.

కావ్యనిర్మాతృత్వము

ఉ॥ అలరం జేయవె యీకవిత్వమును నీవత్యంత సంతృప్తితో
[illegible]ప్రావున్ దనతల్లులున్ దనదుమిత్రుంబున్ దటి[illegible]
[illegible]మునే దల్లిహజా సవత్నియును ద[illegible]నంబున వ్యాసను
[illegible]ల్యులు తత్పుత్రుఁడు నారదునంతవఱకున్ ఫాలాక్ష గౌరీపతీ! 106

తా॥ శివా! శీతలప్రాయమైన చంద్రుఁడున్నంతవఱకు తనకు తల్లులైన నదీదేవతలున్నంతవఱకు మఱియు అనసూయాదేవి యున్నంతవఱకు (సప్తర్షి పత్నులున్నంతవఱకని భావము) తనకు మిత్రుఁడైన సూర్యుఁడున్నంతవఱకు తనకు [illegible] నక్షత్రములున్నంతవఱకు అదితి తోఁబుట్టువగు [illegible] దితికి [illegible] భూదేవియున్నంతవఱకు నీకు శాశ్వతము యాతనికి [illegible] [illegible] మున్నంతవఱకు మఱియు క్షేత్రమైన కర్కాటకరాశియున్నంతవఱకు (ద్వాదశ రాసులున్నంతవఱకని భావము) తనకు తండ్రియగు సముద్రుఁడున్నంతవఱకు మఱియు అత్రిముని యున్నంతవఱకు (సప్తర్షులున్నంతవఱకని భావము) తనకు కొడుకగు బుధుఁడున్నంతవఱకు (గ్రహములున్నంతవఱకని భావము) సంతృప్తుఁడవై యీకావ్యము ప్రకాశింపఁజేయుము,

పఠన శ్రవణ ఫలము

మ॥ కలిద్వత్పాల విలోచనానల శిఖాకాంతా శిరోజాన్యసం
ఖ్యలతో పొరెడు నత్సరంబున భవత్కారుణ్యమున్ బొందియుం
పలరం జేసిన యీకృతిన్ జదువు పుణ్యాత్ముల్ వినంబాలు పు
ణ్యులముక్తాత్ములఁ జేయుమయ్య శిరబంధూపూజ్య గౌరీపతీ! 107

తా॥ శివా! నీదయవలన కలియుగమందు నీఫాలనేత్రమందలి యగ్ని [illegible] శిఖల సంఖ్యయగు ఏడును, శిరోజ్యలసంఖ్యయగు రెండును, [illegible] సమయమును సంజ్ఞయగు సున్నయు, సిద్ధుల సంఖ్య యగు [illegible], [illegible] ఐదువేల యిరువదియేడవ సంవత్సరమున మనోజ్ఞముగా రచియింపఁబడిన [illegible] చదువువారలను, వినువారలను, [illegible].

మంగళము

మ॥ శ్రితరక్షాకరణైకదక్షుఁడవు సత్సేవ్యాంఘ్రిపద్ముండవ
ద్భుతమాహాత్మ్యధురంధరుండవు మహాపుణ్యాభిధానుండవున్
జితమారుండవు పూజ్యమానవ హృదాసీనుండ వీశుండవై,
నతులన్ బొందిననీకు మంగళము విజ్ఞానమూర్తి గౌరీపతీ ॥ 101 ॥

తా॥ జ్ఞానమూర్తివగు శివా! ఆశ్రితుల రక్షించుట యందద్వితీయ సామర్థ్యముకలవాఁడవును, సత్పురుషులచే సేవింపఁదగిన పద్మములవంటి, పాదములు కలవాఁడవును, అద్భుతమగు మహిమకలవాఁడవును, పుణ్యమైన నామము కలవాఁడవును, కాముని జయించినవాఁడవును, పుణ్యాత్ముల హృదయమందుండువాఁడవును, ఐశ్వర్యము కలవాఁడవునై నమస్కారములను బొందుచున్న నీకు మంగళమగుగాక

గద్య

ఇది

శ్రీపరమేశ్వర కృపాసంపాదిత కవితా ధురీణుండును విశ్వ
బ్రాహ్మణకులజుండును నీలకంఠాచార్య ప్రపౌత్రుం
డును చంద్రయాచార్య పౌత్రుండును నాం
ఒమయాచార్యామ్మసాంబాజ్యేష్ఠపుత్రుం
డును గౌరనామధేయాగ్రజుండును
నగునుబగాపు కృష్ణమూర్తి కవి
చే రచియింపఁబడిన గౌరీ
పతి శతకము.

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

పరమేశ్వరార్పణమస్తు.

శ్రీ కృష్ణమూర్తి గారి పుస్తకములు

గౌరీపతిశతకము

శ్రీ శ్రీపతిశతకము.

రామాంబాశతకము.

కమలాపద్మాకరీయ నాటకము

ముబగాం రామాయణము (పదము)

జ్ఞానసోపానము

నీతితరంగము.

భక్తితరంగము.

నిర్వచన మేఘసందేశము.

విలాసము:—

ముబగాం కృష్ణమూర్తి
ముబగాం గ్రామము
దేవిడి పోస్టు
గంజాం జిల్లా

131 84